VISALAANDHRA Phone 6376 · ఉదయం · Regd. No. H, 203

విశాలాంధ్ర

7026/5

సంపుటి 17, సంచిక 72 | విజయవాడ 22—6—1967 గురువారం [6 పేజీలు 12 పై.

File Copy ... Information and Public Relations, Hyd

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

భిలాయ్‌లో ప్రశాంత పరిస్థితి

భోపాల్, జూన్ 21

భిలాయ్ ఉక్కు కర్మాగారంవద్ద నిన్న కొన్ని ఘటనలు జరిగిన అనంతరం నేడు పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

ఉదయం షిఫ్టుకు కార్మికుల హాజరు మామూలుగా వున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

నగరంలోనూ, కర్మాగారంవద్దనూ పోలీసు కాపలా కొనసాగుతున్నది.

సోవియట్ ఉన్నత సైనికాధికార్లతో పొడ్గోర్నీ కైరో ఆగమనం

నాజర్‌తో అతి ముఖ్యమైన చర్చలు జరపగల సూచన

కైరో జూన్ 21

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని నాజర్‌తో అతి ముఖ్యమైన చర్చలు జరపడంకోసం సోవియట్ అధ్యక్షులు పొడ్గోర్నీ, సోవియట్ బలాల ప్రధానాధికారి మార్షల్ జఖరోవ్‌తో సహా కైరో వచ్చారు.

ఉన్నతాధికార సోవియట్ సైనిక ప్రతినిధివర్గం జఖరోవ్ నాయకత్వాన మొదట కైరో చేరింది. తరువాత పొడ్గోర్నీ బ్రియోని దీవి నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయన మాస్కోనుంచి కైరో వచ్చే దారిలో బ్రియోని దీవిలోదిగి యుగోస్లావియా అధ్యక్షులు టిటోతో సంప్రతింపులు జరిపారని టాన్యుగ్ వార్తా సంస్థ ప్రకటించింది.

పశ్చిమాసియా సంక్షోభంలో అమెరికా తీవ్రమైన మోసానికి పాల్పడినా సోవియట్ యూనియన్‌ను వంచించినందుకు, జాన్సన్ ముఖాన గట్టిగా బుద్ధి చెప్పాలన్న పట్టుదలతో సోవియట్ నాయకులు పనిచేస్తున్నారని కైరోలోని సి.టి.కె. విలేకరి వ్యాఖ్యానిస్తున్నారు.

సోవియట్ ప్రధాని కొసిగిన్ స్వయంగా ఐరాస జనరల్ అసెంబ్లీకి వెళ్ళినప్పుడు, పొడ్గోర్నీ తనకు తానుగా కోరి, కైరో రావడమే దీనికి ఋజువు చేస్తున్నదని ఆ విలేకరి వివరిస్తున్నారు.

గోల్‌తో అల్జీరియా విదేశాంగమంత్రి చర్చలు

పారిస్, జూన్ 20

అల్జీరియా విదేశాంగమంత్రి అబ్దుల్ అజీజ్ బౌతెఫ్లికా నేడిక్కడ ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్‌ను కలుసుకొని పశ్చిమాసియా పరిస్థితిపై గంట సేపు చర్చించారు.

బౌతెఫ్లికా న్యూయార్క్ వెళుతూ నేటి ఉదయాన పారిస్ వచ్చారు.

కొసిగిన్‌తో డీన్‌రస్క్ భేటి

ఐ. రా. స. జూన్ 20

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను కలుసుకొని, 10 నిమిషాలసేపు ముచ్చటించారు, వారుముచ్చటించిన అంశాలేమిటో తెలియటం లేదు.

అంతకు ముందు డీన్‌రస్క్, గ్రొమికోలు 15 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

కొసిగిన్‌తో శిఖరాగ్ర చర్చలకు జాన్సన్ యిప్పటికీ సిద్ధమేనని తెలుపుతూ అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడినట్లు వాషింగ్టన్ వార్త

జాన్సన్ చేసిన మోసం

కైరోలోని సోవియట్ వర్గాల వెల్లడి

కైరో, జూన్ 20

పశ్చిమాసియా విషయంలో అమెరికా అధ్యక్షుడు జాన్సన్ సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను నమ్మించి, మోసగించారని, కనుకనే జాన్సన్‌ను కలుసుకొనడానికి కొసిగిన్ నిరాకరిస్తున్నారని ఇక్కడి సోవియట్ దౌత్యవర్గాలవారు వెల్లడిస్తున్నారు.

జూన్ 5వ తేదీన ఇజ్రాయిల్ అరబ్ దేశాలపై దండయాత్ర ప్రారంభించడానికి ముప్పయి గంటలముందు జాన్సన్ వాషింగ్టన్ మాస్కోల మధ్యగల 'హాట్‌లైన్' ద్వారా పంపిన సందేశంలో ఇజ్రాయిల్ అరబ్ దేశాలపై తొలిదెబ్బ తీయదన్నమాటకు తాను ఇజ్రాయిల్ ప్రభుత్వంనుంచి హామీపొందానని అలాంటి హామీనే అరబ్ దేశాలనుంచి పొందవలసిందని కొసిగిన్‌ను కోరారు.

జాన్సన్ మాటను నమ్మిన కొసిగిన్ తొలిదెబ్బ తీయవద్దని అరబ్‌దేశాలకు సలహా యిచ్చి, అలాంటి హామీని నాజర్‌నుంచి పొందారు.

కాని అమెరికా, ఇజ్రాయిల్‌లు ఆడిన మాటతప్పి మోసంచేసి అరబ్ దేశాలపైన తొలిదెబ్బ తీసినవని సోవియట్ దౌత్యవర్గాలవారు వివరిస్తున్నారు.

ఒంగోలు ఎం. కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు [illegible] రు. 416 లు [illegible]

ఉథాంట్ వెల్లడించిన కొత్త అంశం

ఐరాస, జూన్ 20

గాజానుంచి ఐరాస సేనలను ఉపసంహరింపాలని నిర్ణయించేముందు తాను ఇజ్రాయిల్ భూభాగాలలో కూడా ఐరాస సేనలు వుండడానికి సమ్మతిస్తారా అని ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని అడిగానని, అందుకు వీల్లేదని ఇజ్రాయిల్ ప్రభుత్వం సమాధానమిచ్చిందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రత్యేకసమావేశంలో వెల్లడించగానే వివిధ దేశాల ప్రతినిధులు నివ్వెరపోయారు.

గాజానుంచి ఐరాస సేనల ఉపసంహరణను ఉథాంట్ సమర్థిస్తూ ఈ విషయం వెల్లడించారు. ఉథాంట్ ప్రసంగానికి సభలో పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

ఐరాస ప్రధాన కార్యదర్శిపై ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి అబ్బా ఎబెన్ చేసిన ఆరోపణకు సమాధానంగా ఉథాంట్ ఈ క్రొత్త విషయాన్ని వెల్లడించారు.

సోవియట్‌కు అమెరికా క్షమాపణ

వాషింగ్టన్, జూలై 21

గత మాసంలో ఉత్తర వియత్నామ్ రేవులోని సోవియట్ వాణిజ్య నౌక 'టర్కిస్తాన్' పై అమెరికా యుద్ధ విమానాలు అగ్నివర్షం కురిపించినందుకు అమెరికా ప్రభుత్వం నిన్న లిఖిత పూర్వకమైన క్షమాపణను సోవియట్ యూనియన్‌కు అందచేసింది.

అరబ్ రిపబ్లిక్ నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

బీరుట్, జూన్ 20

ఈజిప్టు నూతన మంత్రివర్గం నేడు నాజర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసింది. నూతన మంత్రివర్గంలో ప్రధాని బాధ్యతలను నాజర్ చేపట్టిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్ర యూనివర్సిటీ బి. యస్. సి. (రివైజ్డ్ రెగ్యులేషన్) పరీక్షా ఫలితాలు

(6 వ పేజీలో)

'అణ్వస్త్ర సమస్యపై భారత్ వైఖరిలో మార్పు వుండదు'

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21

చైనా హైడ్రోజన్ బాంబు పాటవపరీక్ష జరపడంపట్ల భారత ప్రభుత్వ తీవ్రాందోళనను రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

చైనా అనుసరిస్తున్న అణ్వస్త్ర విధానం వల్ల మనదేశ రక్షణపై ఏదేని ప్రభావాన్ని ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ఆయన వివరించారు.

ఇప్పుడు చైనా జరిపిన హైడ్రోజన్ బాంబు పరీక్షవల్ల, అలీన రాజ్యాలకు అణ్వస్త్రేతర రాజ్యాలకు అణ్వస్త్రదాడి నుండి రక్షణ కలుగజేసే విషయం తక్షణావసర సమస్యగామారుతున్నదని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం ఇప్పుడు అణ్వస్త్ర సమస్యపై అనుసరిస్తున్న విధానాన్ని మార్చవలసిన అవసరం లేదని వక్కాణించారు.

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు మాత్రమే వినియోగించవలెనన్న భారత ప్రభుత్వ విధానాన్ని సవరించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

సావధాన తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ ఈ విషయాలు ప్రకటించారు.

పంజాబ్, హరియానాలకు వేర్వేరు గవర్నర్లు

లోక్‌సభలో చావన్ సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 21

పంజాబ్, హరియానా రాష్ట్రాలకు వేరు వేరు గవర్నర్లను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ చంద్‌గోయల్ (సభ్యుడు) హోం మంత్రి శ్రీ చావన్ వ్రాతపూర్వక సమాధానం చెబుతూ యీవిషయం వెల్లడించారు.

వేరు వేరు గవర్నర్లను నియమించవలసిందిగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కోరితే అలాగే నియమించడం జరుగుతుందనితాను ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

వలసరాజ్యాలకుట్రలో భాగమే ఇజ్రాయిల్ దురాక్రమణ

ఐరాసలో అరబ్, సోషలిస్టుదేశాల ప్రతినిధుల ప్రసంగాలు

ఐ రా స. జూన్ 20

సామ్రాజ్యవాద దేశాలతో అరబ్‌దేశాలు తీవ్రంగా సంఘర్షణ పడుతున్న ప్రతి సందర్భంలోను ఇజ్రాయిల్ అరబ్ రాజ్యాలపై దురాక్రమణకు ఒడిగట్టుతున్నదని సిరియా అధ్యక్షులు నూరుద్దీన్ అల్ అటాస్సీ నేడు ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

వలస వాదానికి, జియోనిజానికి మధ్యగల సన్నిహిత సంబంధాన్ని. ఆ రెండు శక్తులు [illegible] కూడ బలుకొన్నాయి. సమష్టిగా వ్యవహరిస్తున్నతీరును ఈ వాస్తవం విశదం చేస్తున్నదని ఆయన వివరించారు.

డాక్టరు అల్ అటాస్సీ అరబ్బీ భాషలో ప్రసంగించారు. సిరియన్ ప్రతినిధి వర్గ సభ్యులొకరు అనువాదంచేశారు అరబ్బీభాష ఐరాస అధికార భాషలలో ఒకటి కాదన్న విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

ఐరాసజనరల్‌అసెంబ్లీ ఇజ్రాయిల్ కపటబుద్ధితో వల్లిస్తున్నశాంతి వచనాలను పట్టించుకొనరాదని, ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతినిధులు కాలయాపన ఎత్తుగడలు అవలంబించారు. ఇజ్రాయిల్ ప్రతినిధి అబద్ధాలు చెబుతూ వచ్చారు. ఈలోగా ఇజ్రాయిల్ బలాలు సిరియా భూభాగాన్ని దిగమింగాయని ఆయన వివరించారు.

సిరియాపై ఇజ్రాయిల్ జరిపిన దురాక్రమణ ఫలితంగా 40 వేల మంది నిరాశ్రయులయ్యారు. గాయపడిన అరబ్బులను

(మిగతా 6 వ పేజీలో)

సిరియా భూభాగాన్ని కైవసం చేసుకొన్న తీరు

సిరియా యుద్ధ విరమణను అంగీకరించడానికి పూర్వం ఒక అంగుళం సిరియన్ భూభాగం కూడా ఇజ్రాయిల్ ఆధీనంకాలేదు. యుద్ధ విరమణ ప్రకటించిన పిమ్మటనే ఇజ్రాయిల్ తన యుద్ధ చర్యను ఆరంభించింది. సిరియాపై దండయాత్ర ప్రారంభించింది. ఎత్తైనదైన సిరియన్ భూభాగాలను ఆక్రమించుకొన్నదని ఆయన తెలిపారు.

[illegible] ఆంగ్లో - అమెరికన్

రుమేనియా రాజీ ప్రయత్నాలు

ఐరాస, జూన్ 20

పశ్చిమాసియా వివాదంపై రాజీ ప్రతిపాదనను రూపొందించడానికి రుమేనియా ప్రధాని ఐయాన్ మౌరర్, డెన్మార్క్ ప్రధాని జెన్స్ ఒట్టోక్రాగ్‌లు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారు.

వారిద్దరూ ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి హాజరవుతున్న వివిధ దేశాల నాయకులతో ఎడతెరిపిలేని అంతరంగిక చర్చలు జరుపుతున్నారు.

వారిరువురు మొదట తమలోతాము చర్చించుకొని పిమ్మట విడివిడిగా అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌ను, భారత విదేశాంగ మంత్రి చాగ్లాను, బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్‌ను కలుసుకొని చర్చలుజరిపారు.

ఆ చర్చల వివరాలు వెల్లడికాలేదు. అయితే, తమ ఆక్రమణలోగల అరబ్ భూభాగాల విషయంలో ఇజ్రాయిల్ వైఖరిని కొంత సడలింపచేయడానికి డెన్మార్క్ ప్రధాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలావుండగా, సోవియట్ ప్రధాని కొసిగిన్ నేడు ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్‌కోవ్ డిమ్యూర్విల్‌తో గంటసేపుపైగా చర్చలు జరిపారు. ఈ చర్చలు సోవియట్ ప్రతినిధివర్గ కార్యాలయంలో జరిగాయి.

భారత విదేశాంగ మంత్రి చాగ్లా కూడా నేడు సోవియట్ ప్రధానితో చర్చలుజరిపారు.

అరబ్ ప్రతినిధివర్గాల నాయకులకు సోవియట్ ప్రధాని కొసిగిన్ నేడు విందు చేశారు.

[illegible], అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌ను కూడా కలుసుకొని చర్చించారు.

మార్క్సిస్టుపార్టీ నుంచి దుందుడుకువాదుల బహిష్కరణకు పొలిట్ బ్యూరో నిర్ణయం

రివిజనిజాన్ని కూడా అన్ని స్థాయిలలోను రూపుమాపాలంటూ తీర్మానం

కలకత్తా, జూన్ 21

మార్క్సిస్టుపార్టీలోని కొందరు సభ్యులు పశ్చిమ బెంగాల్‌లోను, ఇతరచోట్ల పార్టీ వ్యతిరేకముఠాగా ఏర్పడి పనిచేస్తున్నారని, వారు దుస్సాహసిక విధానాలను ప్రోత్సహిస్తున్నారని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో నిన్న ప్రకటించింది.

పార్టీలో ఒకానొక రాజకీయ పోరాటం వ్యక్తంచేస్తున్న వర్గంగా యీ ముఠాను పరిగణించవలసినది ఇంకెంత మాత్రం వీలు లేదని, పార్టీ కార్యక్రమానికి విరుద్ధంగా కేంద్ర కమిటీ తీర్మానాలను ఆదేశాలను కూడా ధిక్కరిస్తూ ఈ ముఠాలు పనిచేస్తున్నవని పొలిట్‌బ్యూరో ప్రకటనలో తెలిపారు.

ఈ ముఠాలలో వర్గశత్రువులైన ఏజెంట్లు కూడా కొందరుచేరి దుందుడుకు చర్యలను ప్రోత్సహిస్తూ పార్టీని అప్రతిష్ఠ పాలు చేయ జూస్తున్నారని అనుమానించడానికి ఆధారాలు కలవని పొలిట్‌బ్యూరో హెచ్చరించింది.

ఈ ముఠాలను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని, వివిధ రాష్ట్ర కమిటీలను, ముఖ్యంగా పశ్చిమబెంగాల్ సెక్రటేరియట్‌ను పొలిట్‌బ్యూరో ఆదేశించింది.

మార్క్సిస్టు పార్టీలో తీవ్ర రూపాలలో వ్యక్తమవుతున్న రివిజనిజం పోకడలను కేంద్రకమిటీ, రాష్ట్రకమిటీలు రూపుమాపాలని కూడా పొలిట్‌బ్యూరో జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ నిర్మాణ విషయంలో పొలిట్ బ్యూరో బాధ్యతలు పెరిగిన దృష్ట్యా పంజాబ్ మార్క్సిస్టు కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్‌ను రాష్ట్ర పార్టీ కార్యదర్శి పదవి నుంచి తప్పించి కేంద్ర బాధ్యతలు నిర్వహించడానికి [illegible]

(మిగతా 6 వ పేజీలో)

భారత దౌత్యసిబ్బందిపై చైనా కవ్వింపు చర్యలకు కమ్యూనిస్టుపార్టీ ఖండన

న్యూఢిల్లీ జూన్ 20

పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధులపై అకారణంగా గూఢచారి చర్యలు ఆరోపించి వారిని అవాంఛనీయ వ్యక్తులుగా పరిగణించి అనేక అవమానాలకు గురిచేసిన చైనా ప్రభుత్వ కవ్వింపు చర్యలను భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది:

చైనా ప్రభుత్వ పాశవిక చర్యలు, ప్రతీకార చర్యలకు భారత ప్రభుత్వం ప్రజలను పురికొల్పాయి.

పెకింగ్‌లోవున్న భారత దౌత్యసిబ్బంది యావత్తుపై నిర్బంధం ప్రకటించి, భారత సిబ్బందిని రెడ్‌గార్డుల దయాదాక్షిణ్యాలకు వదలివేసి, చైనా అధికారులు పరిస్థితిని ఎంతో తీవ్రతరంచేశారు.

అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా దౌత్య సిబ్బందిపట్ల వ్యవహరించడమేకాకుండా, భారతదేశాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు చైనా నాయకులు [illegible] రాజకీయ [illegible]. రెండు దేశాల మధ్య ఇదివరకే వున్న [illegible] మరింత ఎక్కువ చేస్తున్నారని ఈ ప్రకటన

(మిగతా 6 వ పేజీలో)

'మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చేయండి'

రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూలసుబ్బయ్య డిమాండ్

హైదరాబాద్, జూన్ 20

మద్యపాన నిషేధ చట్టాన్ని కొద్దిగా సవరించటంగాక మొత్తంగా రద్దుచేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూలసుబ్బయ్య నేడు రాష్ట్ర శాసనసభలో డిమాండ్ చేశారు.

మద్యపాన నిషేధం చట్టం సవరణ బిల్లుపై మాట్లాడుతూ శ్రీ సుబ్బయ్య పై విధంగా కోరారు.

మద్యపాన చట్టాన్ని సవరించాలన్న టేక్‌చంద్ కమిటీ సూచనగురించి ప్రభుత్వం నిదురపోతున్నదని ఆయన విమర్శించారు. ఈ విషయంలో మహారాష్ట్ర, మైసూర్‌లు ఇదివరకే తగిన చర్యలను తీసుకున్నవి. కేరళ మొత్తంగా రద్దుచేసింది. అయితే ఆంధ్రప్రభుత్వం ఇందుకు విరుద్ధమైన వైఖరిని అవలంబిస్తున్నది.

మద్యపాన నిషేధ చట్టం మొత్తంగా విఫలమయిందని దీని ఫలితంగా రాష్ట్ర ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లినదని, దేశమంతా అంగీకరించిన విషయమని. ప్రణాళికా ప్రాజెక్టులకు ఆర్థిక వనరులను కల్పించవలసిన అవసరమున్నదని శ్రీ పూలసుబ్బయ్య అన్నారు. మద్యపానమైన ఈ విధానాన్ని అంగీకరించి ప్రభుత్వం వైఖరిని మార్చుకొని దానిని మొత్తంగా రద్దుచేయాలని కోరారు.

ప్రభుత్వంచెబుతున్నట్లు మద్యపాన నిషేధ చట్టం [illegible] లేదనీ, అయితే మొత్తం మద్యపాన శాఖ లంచాలకు అలవాల మయిందని శ్రీ పూలసుబ్బయ్య విమర్శించారు.

సారాయి కావలసినవారికి అధికారులకు మధ్య అంగీకృతమైన "మామూళ్ళు" ఏర్పడ్డాయనీ సారా బట్టీల వారివద్ద నుండి వేలాది రూపాయలను గుంజుతున్నారన్నారు. చట్టవిరుద్ధమైన లిక్కరును కర్నూలులో బహిరంగంగా కాని అమ్ముతున్న ఉదంతాన్ని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం [illegible] కలిగి వున్నదని విమర్శిస్తూ అన్నారు. మద్యపానశాఖాధికారులకు జుడిషియల్ అధికారాలను ఇవ్వటమంటే అనైతికంగా లంచగొండి తనాన్ని ప్రోత్సహించటమే నన్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు (కాం) బిల్లును బలపరుస్తూ ప్రసంగించారు.

బిల్లును జనాభిప్రాయానికి పెట్టాలని శ్రీ సి. వి. కె రావు (ఇండి) ప్రతిపాదించిన తీర్మానాన్ని మూజువాణి ఓటుకు పెట్టి తిరస్కరించారు.

15 మంది సభ్యులుగల సెలక్టు కమిటీకి ఈ బిల్లును నివేదించారు.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) లోని మద్యపాన నిషేధ చట్టం సవరణ బిల్లు ప్రథమ పఠనం అయిన అనంతరం నేడు సెలక్టు కమిటీకి నివేదించారు. ఎక్సైజ్, మద్య పాన మంత్రి శ్రీ వి. సత్యనారాయణ రావు ఈ బిల్లును ప్రథమ పఠనానికి ప్రవేశ పెడుతూ ఈ బిల్లు చట్టవిరుద్ధమైన లిక్కర్ ఉత్పత్తిని కనుగొనేందుకు, ఫిర్యాదులను త్వరగా పంపేందుకు జిల్లా మద్య పాన నిషేధ అధికారులకు జుడిషియల్ అధికారాలను ఇచ్చేందుకు ఉద్దేశించ బడిందన్నారు.

గౌతులచ్చన్న విమర్శ

ఇదివరకు ఇవ్వబడినటువంటి అధికారాలను ఈ బిల్లు ఇంకా ఇవ్వటమును గురించి చేస్తుందని బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ గౌతులచ్చన్న (స్వతంత్ర) విమర్శించారు. ప్రభుత్వం చేయగలిగితే పేద ప్రజల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యాలు కలిగించి వారి జీవన విధానాన్ని మార్చేందుకు కృషిచేసి పేద ప్రజానీకానికి సహాయపడటం మంచి మార్గమని ఆయన భావించారు.

ఈబిల్లు ఆధారాన్నపై అనవసరంగా ప్రజల ధనాన్ని మోపుతుందని. అనుసరించే పద్ధతు లేమయినప్పటికీ డబ్బు సముపార్జించటమే [illegible]

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు 10 కోట్లు అదనంగా కేటాయించాలి

ప్రధానికి ఆంధ్రపార్లమెంటు సభ్యుల మెమొరాండం

క్లిష్ట పరిస్థితి కారణంగా సాధ్యంగాదని ఇందిరాగాంధి

న్యూఢిల్లీ, జూన్ 21

నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి వీలుగా, యీ సంవత్సరం కేటాయించిన మొత్తానికితోడు, 10 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు ప్రధాని ఇందిరాగాంధీకి నేడు ఒక మెమొరాండం సమర్పిస్తూ, విజ్ఞప్తి చేశారు.

సుదీర్ఘమైన ఈ మెమొరాండంలో రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.

నాగార్జునసాగర్‌కు మరో 30 కోట్ల రూపాయలు కేటాయిస్తే రెండు మూడు సంవత్సరాలలో 20 వేల ఎకరాలపైగా సాగుబడి అవుతుందనీ, ఫలితంగా 60 లక్షల ఎకరాల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగలవని తెలియచేశారు.

ఈ మెమొరాండంలో యింకా యిలా తెలియచేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధి ముఖ్యం. దేశంలో యితర రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలకై తక్కువ డబ్బును ఖర్చుచేస్తున్నది.

బడ్జెటు వ్యయంలో 14 శాతం యిందుకై ఖర్చుపెడుతున్నారు. మద్రాసు, పంజాబ్‌లలో 7 శాతమే ఖర్చు పెడుతున్నారు. ఫలితంగా ఆంధ్రరాష్ట్రం మిగులు రాష్ట్రం అవుతూ యితర రాష్ట్రాలకు 8 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరాచేస్తున్నది. 60 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం మిగిలిస్తున్నది. అయితే పారిశ్రామికంగా ఆంధ్ర రాష్ట్రం వెనుకబడి వుంటున్నది.

రిజర్వుబ్యాంక్ ఓవర్ డ్రాఫ్టులను తీర్చివేయడానికి ఆంధ్ర ప్రభుత్వానికి కేంద్రం యిచ్చిన రుణాలు చిన్న చిన్న మొత్తాలుగా [illegible] తీసుకోవాలి. గత సంవత్సరం ఇందుకై 44.35 కోట్ల రూపాయలు కేంద్రం యిచ్చింది. ఈ సంవత్సరం 35.7 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ చేసింది."

ఈ మేరకు సహాయం చేస్తానని. అయితే రెండు దఫాలుగా మాత్రం చెల్లించాలని కేంద్రప్రభుత్వం తెలియచేసింది.

నాగార్జునసాగర్, ఆంధ్రకు, కేంద్రానికి ముఖ్యమైన విషయమని కేంద్రం గమనించిందనీ, అయితే దురదృష్టవశాత్తు ఇప్పటి ధన పరిస్థితిలో యీ సహాయం మాత్రం చేయలేనని ప్రధాని పార్లమెంటుసభ్యులకు తెలియచేసింది.

భూమి లోపల డ్రైనేజి గొట్టంలో దిగి పనిచేస్తున్న ఇద్దరు పనివారలు విషవాయువులవల్ల మరణించినట్లు కోయంబత్తూర్ వార్త

భ్రమలు కల్పించే నూతన భూమిశిస్తు చట్టం

దురదృష్టకరమూ, రాజ్యాంగ వ్యతిరేకమని

రైతుసంఘ నాయకులు వై. వి. కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, జూన్ 21

రాష్ట్ర ప్రభుత్వం తేదలచిన నూతన భూమిశిస్తు చట్టం వల్ల మెట్టభూములపై 10 రూపాయలు భూమిశిస్తు చెల్లించేవారికి మినహాయింపు కలుగుచేస్తుందనడం భ్రమ మాత్రమేనని, శాసన మండలి సభ్యుడు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి కృష్ణారావు నేడొక ప్రకటనయిస్తూ తెలియ చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా అన్నారు:

సుప్రీమ్ కోర్టు చెల్లనేరదని తీర్పు ఇచ్చిన అదనపు భూమిశిస్తు చట్టంలో విధింపబడిన శిస్తు భాగాన్ని చట్టబద్ధం చేయాలన్న అభిప్రాయంతో. 1962 నుంచి అమలుజరపబడే విధంగా కొత్త శాసనాన్ని ప్రభుత్వం తేవాలని ప్రతిపాదించటం చాలా దురదృష్టం రాజ్యాంగవ్యతిరేకం, అనేకకాంగ్రెసేతర పక్షాలు 5 ఎకరాల భూమిపై భూమిశిస్తు పూర్తిగా రద్దుచేయమంగాని, లేక గణనీయంగా తగ్గించడంగాని కోరాయి. భూమిశిస్తు రేట్లను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినదని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటించిన విషయం చాలా దిగ్భ్రాంతి కలిగించింది.

మెట్టభూమిచేసుకుంటూ 10 రూపాయలు తక్కువ భూమి శిస్తు చెల్లించే వారందరికి యీ మినహాయింపు వర్తిస్తుందనుకుంటున్న విషయం భ్రమమాత్రమే.

రెవిన్యూమంత్రి ప్రకటనలో తెలియచేసిన ప్రకారం తెలంగాణాలో మెట్ట భూములపైవేసే భూమిశిస్తు కొన్నివర్గాలతో ఆంధ్రలోని మెట్టప్రాంతాలపై విధించేవన్ని ఇతరచోట్ల అదనపు భూమిశిస్తు చట్టంలో పొందుపర్చబడి వున్నాయి.

అలాంటి చర్యలకు పూనుకోవడానికి బదులు సన్నకారు రైతులకు సహాయం కలుగచేస్తూ ప్రస్తుత [illegible] భూమిశిస్తు విధానంస్థానే అభ్యుదయకరమైన భూమిశిస్తు విధానాన్ని యేర్పాటు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రణాళికాభివృద్ధి సాధించడానికి వనరులు సేకరించడానికి ప్రత్యామ్నాయ [illegible] మద్య పాననిషేధం, రాఫిల్, [illegible] లాంటివి నిర్వహించాలి.

విశాఖజైలో ఖైదీలపై కాల్పులు జరిపించిన జైలర్ సస్పెన్షన్

హైదరాబాద్, జూన్ 20

విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఖైదీలపై కాల్పులు జరిపించిన జైలర్‌ను సస్పెండులో పెట్టామని రాష్ట్ర జైళ్ల శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ నేడు శాసనసభలో ప్రకటించారు.

ఈ ఘటనకు సంబంధించిన ఉత్తర్వులను ఇతర జైళ్ళకు కూడా పంపామన్నారు.

విశాఖపట్నం సెంట్రల్ జైలులో పోలీసుల కాల్పుల ఫలితంగా సత్యం, నారాయణ అనే ఇద్దరు మరణించటం, మరో 50 మంది గాయపడటంపై శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానంపై మంత్రి పై ప్రకటనను చేశారు.

నెల్లూరు కుష్ఠు ప్రేమ సంఘము వారి [illegible] వారిచే బహూకరింపబడిన నూతన వస్త్రములు కుష్ఠురోగులకు, [illegible] గ్రుడ్డివారికి బీద బాలబాలికలకు [illegible]

మరొక పోటీ పార్టీ

న్యూఢిల్లీ, జూన్ 20

మార్క్సిస్టు పార్టీలో అతి తీవ్రవాదులైన నాయకత్వంలో మరొక పోటీ పార్టీని ప్రారంభించే అవకాశం కలదని తెలుస్తున్నది.

భారతదేశంలో నిజమైన కమ్యూనిస్టుపార్టీ లేదని. కొందరు నిజమైన కమ్యూనిస్టులు మాత్రమే కలరని పెకింగ్ రేడియో ఇటీవల చాటిన దృష్ట్యా ఈ సందర్భంలో ఇక్కడి రాజకీయ పరిశీలకులు ఊహిస్తున్నారు.

విశాలాంధ్ర

మద్యనిషేధచట్టం రద్దుకు మధ్యంతర దశ అవసరమా ?

మద్యనిషేధచట్టం పూర్తిగా విఫలమైపోయిందన్న విషయం సర్వ జనాంగీకారమైన సంగతి ఇందువలన అవినీతి పెచ్చుపెరిగి పోయిందే తప్ప ఒనగూడిన లాభమూలేదు, మద్యపానం తగ్గనూలేదు. కాగా దొంగతనంగా తయారుచేసి విచ్చలవిడిగా అమ్ముతున్న కల్తీ సారాయి వలన ప్రజారోగ్యం మాత్రం పాడవుతూంది ఈ వాస్తవ విషయాలను అధికార పక్షంవారు సైతం కాదనడంలేదు.

ఆంధ్రప్రాంతంలో ఉన్న ఈ చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం శాసనసభలో యిప్పుడొక బిల్లును ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ఏజన్సీల ద్వారానే కల్తీలేని మద్యాన్ని అమ్మించడం, చెట్టుపన్ను ప్రవేశపెట్టి, కల్లుగీత కార్మికులే సరాసరి ఈ పన్నును చెల్లించుకోవడం చట్ట ఉల్లంఘన చేసినవారికి మద్య నిషేధ ఉద్యోగులే నేరుగా జరిమానాలు విధించే అధికారాలు కల్పించడం-ఈబిల్లులోని ముఖ్యాంశాలు

ఈ సవరణ బిల్లువలన పరిస్థితుల్లో వచ్చే పెద్ద మార్పు లేకపోగా ప్రభుత్వ యంత్రాంగం నేడు పనిచేస్తున్న పద్ధతివల్ల అటు గీత కార్మికులకు, ఇటు చెట్లుగల ఆసాములకు మరిన్ని యిబ్బందులు కల్గుతాయనీ, మద్యనిషేధ కేసుల్లో న్యాయ నిర్ణయాధికారాన్ని మద్య నిషేధశాఖ ఉద్యోగుల చేతుల్లో పెట్టడం మరింత అవినీతికే దారితీయగలదని ప్రతిపక్ష సభ్యులందరూ ఐక్య కంఠంతో హెచ్చరించారు. ఈనిరర్ధకచట్టాన్ని సరాసరి రద్దు వేయడమే అన్ని విధాలా శ్రేయస్కరమని మరోసారి నొక్కి చెప్పారు.

అయితే ప్రభుత్వం ఈ విషయంలో లేనిపోని ప్రతిష్ఠకు ప్రాకులాడుతున్నదని కాంగ్రెస్ సభ్యుల ప్రసంగాల ధోరణిబట్టి విదితమౌతూంది

మద్యనిషేధ చట్ట వైఫల్యం గురించి దాని వలన సంభవించుతున్న దుష్ఫలితాలగురించి ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాలతో తాము పూర్తిగా ఏకీభవించుతున్నామనీ, అయితే ఈ చటాన్ని ఒక్కసారిగా కాకుండా దశలవారీగా రద్దుచేయాలనీ, ఈ సవరణ చటం అందుకే ఉద్దేశించబడిందనీ కాంగ్రెస్ సభ్యులు అంటున్నారు,

చర్చ సందర్భంలో జోక్యం చేసుకున్న స్పీకరు కూడా ఇదే విషయాన్ని ధృవపరుస్తూ ఈ బిల్లు మద్యనిషేధచట్టం రద్దుకుమార్గాన్ని సుగమం చెస్తున్నదని అన్నారు.

కాని,మద్యనిషేధచట్టాన్ని ఎత్తివేయడానికి ఒక మధ్యంతర దశ అవసరమా ? అన్నదే నేటిప్రశ్న.

దివాళాస్థితిలోఉన్న నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చూసినా, ఈ సవరణ బిల్లువలన ఇంకా కొనసాగించవలసిన మద్యనిషేధ సిబ్బంది వ్యయందృష్ట్యా చూసినా ఈ మధ్యంతర దశవలన అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు కలుగబోయే మేలు ఏమీ లేదు సరికదా ప్రస్తుత అవాంఛనీయ స్థితిని మరికొంతకాలం కొనసాగించడం అవుతుంది.

మద్యనిషేధంచట్టంతోమనసులేని ఈ మనుగడ అనవసరం చటాన్ని పూర్తిగా రద్దుచేసి, ఈ చట్టంవలన కలుగుతున్న నష్టాన్ని యిప్పుడైనా నివారించడం విజ్ఞతతో కూడుకున్న విషయం

నూరేళ్ళ దాంపత్య జీవితం

సోవియట్ లో వృద్ధదంపతుల వివాహ శతవార్షికోత్సవం

['విశాలాంధ్ర' విలేకరి]

మాస్కో, జూన్ 21

సోవియట్ యూనియన్ లో ఒక వృద్ధ దంపతులు తమ వివాహ శతవార్షికోత్సవాన్ని జరుపుకొన్నారు ఆ వృద్ధ దంపతులు గత రాత్రి మాస్కో టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమాన్ని యూరప్ దేశాలకు ప్రసారం చేశారు.

కాస్పియన్ సముద్ర సమీపంలోని అజర్ బైజాన్ గ్రామం ఇల్కీచ్ వాస్తవ్యులైన శ్రీమతి అమినా, శ్రీలాషీ అమిద్ జేవ్ ల వయస్సు వరుసగా 114, 134 సంవత్సరాలు.

వారికి కుమారులుగాని, కుమార్తెలుగాని మనుమలు, మనుమరాండ్రుగాని, మునిమనుమలుగాని మొత్తం 46 మంది కలరు

అక్టోబరు విప్లవం నాటికి ఈ వృద్ధ దంపతులు తమ వివాహ యాభైయ్యో వార్షికోత్సవం జరుపుకొన్నారు.

ఈ వృద్ధ దంపతులను అభినందిస్తూ సోవియట్ యూనియన్ నలుమూలల నుంచి శత వరంధగా సందేశాలు వస్తున్నాయి.

జలాషీబాబా గొర్రెల కాపరి ఇప్పటికీ ఆయన గొర్రెల పెంపకం కార్యక్రమాను మానుస్తూనే వున్నారు. అమినా కూడా ఆరోగ్యంగానే వున్నది.

స్త్రీలకు సలహా

స్త్రీలు కీచులాట స్వభావాన్ని పూర్తిగా మానివేయాలని, కీచులాట స్వభావం, గొణుగుడు అలవాట్లువల్ల స్త్రీలు త్వరగా ముసలివారై పోతారని అమినా అంటున్నది.

"నేను అమీనాను నా జీవిత భాగస్వామిగా ఎంచుకొన్నాను. శతాబ్దంపాటు హాయిగా జీవితం సాగించాను", అని జలాషీబాబా అన్నారు.

సోవియట్ యూనియన్ లో మరణాల రేటు ప్రపంచ మంతటిలోకి చాలా తక్కువ. విప్లవానికి పూర్వం మరణాల రేటు ఎక్కువగా గల దేశాలలో రష్యా నాల్గవ స్థానం ఆక్రమిస్తుండేది. అప్పుడు రష్యాలో సగటు ఆయు ప్రమాణం 33 సంవత్సరాలు. ఇప్పుడు ఆయు ప్రమాణం 70 సంవత్సరాలకు పెరిగింది.

ఆంధ్రలో నిర్వాసితుల గృహ నిర్మాణానికి కేంద్రం చే అప్పు మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 20

కేంద్రకార్మికశాఖ, పునరావాసశాఖకు చెందిన మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 17 లక్ష 24 వేల రూపాయలు అప్పుగా మంజూరు చేసింది.

ఆర్.టి.సి.సమస్యపై శాసన సభలో చర్చ

హైదరాబాద్, జూన్ 20

బస్సుల జాతీయ కరణ విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని ఆలోచిస్తున్నదని విపరీతంగా చెప్పుకుంటున్నారు. ఎంతవరకు నిజమని శ్రీ తరిమెల నాగిరెడ్డి (మార్క్సిస్టు) ప్రశ్నించారు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేనప్పుడు దూర ప్రాంతాల మార్గాలను కార్పొరేషన్ తీసుకోవాలనీ దగ్గిర మార్గాను, అధికంగా లాభదాయకం కాని మార్గాలను వదిలివేయాలని ఆలోచిస్తున్నదనీ ఇవి ఆర్థిక విషయాలకు సంబంధించిన విషయమే కాని విజాతీయకరణకు సంబంధించినవి కావని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

కొన్ని రూట్లను ప్రయివేటు యజమానులకు ఇవ్వాలన్న కార్పొరేషన్ ప్రకటన విజాతీయకరణ అని పరిగణించవచ్చునా అని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) అడిగారు, లేదు అని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

విజాతీయకరణకు అనుకూలంగా వ్యక్తం చేస్తూ, వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చేసిన ప్రకటనను స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ వె. వెంకటరావు పేర్కొన్నారు. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమనీ ప్రభుత్వ విధానం అని అనుకోరాదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి, గౌరవనీయ సభ్యులు ఈ విషయంలో ఒకటేనని శ్రీ వావిలాల (ఇండి) అనగా ఈ వరసన్నను వాకరసకూ అంగీకరిస్తే అది సాధ్యమని ముఖ్యమంత్రి చెప్పారు

జాతీయకరణ విధానంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది విజాతీయకరణ గాక పోవచ్చునుగాని, జాతీయకరణను బలహీనపరచేది మాత్రంఅని శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) వ్యాఖ్యానించారు. ఒకే బస్సు రూట్లు జాతీయకరణను చేపట్టకం తగినంత వనరులను ఎనుకోకున్న వనిపిస్తున్నది అని ముఖ్యమంత్రి చెప్పారు.

(ఈ వార్తను నిన్న క్లుప్తంగా ఇచ్చాం మ॥)

రోడ్డు రవాణా కేంద్ర - రాష్ట్రాలకు సంబంధించినదనీ, కేంద్రప్రభుత్వ ఆమోదం లేనిదే విజాతీయకరణ జరగదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆర్. టి. సి. విక్రయం హానికరమని పేర్కొన్నారు. ఆర్. టి. సి. విక్రయం హానికరమన్న స్త్రీగా చెప్పినదనీ, దీని పలితంగా ప్రయివేటు యజమానులకే పొట్టునున్నట్టయితే బీదిరిస్తాలు తప్పుతున్నవని ఎబ్బుతూ సభ్యులు చేసిన విమర్శలను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఆర్. టి. సి. లాభాలనే గాక ప్రయాణీకుల సౌకర్యాలను కూడా దృష్టిలోనికి తీసుకుంటుందనీ, కష్టాలనుండి బయటపడేందుకు కొంతకాలం ఎదురుకున్నారు.

ఆర్. టి. సి. బస్సుల్లో ప్రయాణీకుల సౌకర్యాలను గురించి మాట్లాడుతూ హోస్టెస్సులను ఎందుకు ఏర్పాటు చేయకూడదు ఆర్. టి. సి బస్సుకన్నా రాయలసీమలోని ప్రయివేటుబస్సులే నయం. ఈ సౌకర్యాలతో ఎవరయినా ఏర్పాటుచేసేందుకు ముఖ్యమంత్రి ఒకసారి ఆర్. టి. సి బస్సులో ఏకమాత్రం ప్రయాణం చేయాలని శ్రీ నాగిరెడ్డి కోరారు.

ముఖ్యమంత్రిని ఆయనదృష్ట్యా దురదృష్టవశాత్తు బస్సుల్లో ప్రయాణం చేయటం జరగదని అంటూ తన బంధువులు అనేకమంది బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను జాతీయకరణకు వ్యతిరేకం కానని, సమర్థవంతంగా పని చేసేందుకు సూచనలిచ్చేందుకు శాసన సభ్యులతోనూ, నిపుణులతోనూ కమిటీని నియమించాలని నాగిరెడ్డి డిమాండ్ చేశారు.

కమిటీని ఏర్పరచవలసిన అవసరం లేదనీ, ఆర్. టి. సి. నిర్వాహణ మెరుగుపరిచేందుకు గౌరవనీయ సభ్యులు సూచనలివ్వటాన్ని ఆహ్వానిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనమండలికి విజయభాస్కరరెడ్డి నామినేషన్

1వ తేదీన ఫలితం ప్రకటన

హైదరాబాద్, జూన్ 20

శాసన మండలిలో ఖాళీ అయిన స్థానానికి నిన్నటి వరకు మంత్రి విజయభాస్కరరెడ్డి మాత్రమే రిటర్నింగ్ అధికారివద్ద నామినేషన్ దాఖలుచేశారు.

ఆయన నామినేషన్ పత్రాన్ని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రతిపాదించారు.

నామినేషన్ పత్రాల పరిశీలన తేదీ జూన్ నేడే.

విజయ భాస్కరరెడ్డి నామినేషన్ పత్రాలు సక్రమంగా వున్నట్లు ప్రకటించారు. ఉపసంహరణకు తేదీ 22 ఒక సభ్యుడే నామినేషన్ వేసినందువల్ల జూలై 1న శ్రీ రెడ్డి ఎన్నికయినట్లు ప్రకటిస్తారు.

రాష్ట్ర సమాచారశాఖ పునర్నిర్మాణం

శాసనసభలో మంత్రి జవాబు

హైదరాబాద్, జూన్ 20

సమాచార పౌర సంబంధాల శాఖను పునర్నిర్మించాలని 1967 మే 2 వ తేదీన ప్రభుత్వం నిర్ణయాన్ని గైకొన్నదని రాష్ట్ర సమాచార, కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసనసభలో వావిలాల, తదితరులకు సమాధానంగా చెప్పారు

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్ల కాలపరిమితిని 4 నుండి 5 సంవత్సరాలకు పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మునిసిపాలిటీ పరిపాలనా మంత్రి శ్రీ చెన్నయ రామానాయుడు, శ్రీమతి ఈశ్వరీబాయి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 1969 లో ఒకే సారి పంచాయతీలకు, మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపే ఉద్దేశ్యం లేదన్నారు.

భారత్ కు 2 వేల జెక్ ట్రాక్టర్లు

న్యూఢిల్లీ, జూన్ 20

జెకోస్లోవేకియా దేశానికి చెందిన మోటో కోవ్ విదేశీ వ్యాపార సంస్థ వ్యవసాయానికి ఉపయోగించే 2 వేల ట్రాక్టర్లు మన దేశానికి సప్లయి చేస్తుంది.

ఈరోజు భారత రాయ వ్యాపారసంస్థ అధ్యక్షుడు శ్రీ బి.పి. పటేల్ జెకోస్లోవేకియా విదేశీ వ్యాపార సంస్థకు చెందిన సిస్ పికిటో విచ్ లు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

6 నెలలో ట్రాక్టర్లన్నీ పూర్తిగా సప్లయి చెయ్యటం జరుగుతుంది.

విదేశాల నుండి ట్రాక్టర్లు తెప్పించుకొనే ఒప్పందంపై సంతకాలు చేయటం మన దేశానికి ఇది రెండవసారి. మొదటిసారి జనవరిలో, రష్యానుండి 4000- ట్రాక్టర్లు తెప్పించుకొనే ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

సి. ఐ. ఏ. డబ్బు పట్టిన తోడు దొంగలు

రాజస్థాన్ శాసనసభలో కాంగ్రెస్, స్వతంతపార్టీ సభ్యుల రభస

జైపూర్, జూన్ 19

అమెరికా గూఢచారిశాఖ ఉదారంగా యిచ్చిన నిధులను స్వేచ్ఛగా వినియోగించుకొని గత జనరల్ ఎన్నికల్లో పాల్గొన్న స్వతంత్ర, కాంగ్రెసు పార్టీలు. అమెరికా గూఢచారిశాఖ డబ్బు మీరుతిన్నారంటే, మీరు తిన్నారని తిట్టుకుంటూ ఒకరినొకరు ఆక్షేపించుకున్నారు.

రాజస్థాన్ శాసన సభలో ఈ సమస్యపై చర్చ సందర్భంగా నేడు తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. కె. చౌదరి కాల్ ఎస్టెన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ గత ఎన్నికలలో కొన్ని రాజకీయ పార్టీలకు ఇండిపెండెంట్లకు అమెరికా గూఢచారిశాఖ నిధుల అందాయని పత్రికలలో వచ్చిన వార్తలను రాష్ట్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించాలని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మహారావల్ లక్ష్మణసింగ్ స్వతంత్రపార్టీకి యీ నిధుల ఏమీ ముట్టలేదని మహారాజా, ఈ ఆరోపణలు ముఖ్యంగా ఎవరిమీదైతే జైపూర్ మహారాణి గాయత్రీదేవి మీదైతే వెళ్ళటానికికూడా సిద్ధంగా వున్నామని అన్నారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరపాలని ఆయన అన్నారు.

అమెరికా సహాయాన్ని ఉపయోగించుకొనినదే కాంగ్రెస్ పార్టీ గద్దె ఎక్కి కూర్చున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రహోంమంత్రి శ్రీ దామోదర్ లాల్ వ్యాస్ మాట్లాడుతూ, ఈ విషయానికి సంబంధించి పత్రికలో వచ్చిన వార్తలు, లోక్ సభలో జరిగిన చర్చలు మినహా తనకేమి తెలియదన్నారు. రాజస్థాన్ గూఢచారిశాఖ రాజస్థాన్ లో అమెరికా గూఢచారిశాఖ నిధుల వినియోగంపై ఎట్టి సమాచారం పంపలేదని తెల్పారు.

రాష్ట్రంలో స్వతంత్ర, జనసంఘం, సి. ఎస్. పి. లకు, మరికొంతమంది ఇండిపెండెంట్లకు దాదాపు కోటి రూపాయలు అమెరికా గూఢచారి శాఖ నుండి అందినట్లు తెలియవస్తున్నదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చౌదరి అన్నారు.

ఎన్నికల కాలంలో పెక్కుమంది అమెరికన్లు మహారాణి గాయత్రీదేవితోపాటు ఎన్నికల పర్యటనల్లో పాల్గొన్నారని,అమెరికా ఎన్నికల నిపుణులే గాయత్రీదేవి తరఫున ఎన్నికల ప్రచారాన్ని సాగించారని ఆయన తెల్పారు.

తన ఆరోపణపై ప్రభుత్వం దర్యాప్తు జరపాలని, తాను ఏ రాజకీయ పార్టీ గౌరవ ప్రతిష్ఠలను భంగపరచాలనే ఉద్దేశ్యంతో కాని ఆరోపణలు చేయటంలేదని అన్నారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ భైరాన్ సింగ్ మాట్లాడుతూ, ఈ ఆరోపణలపై కేంద్రాన్ని దర్యాప్తు జరపవలసిందిగా ముఖ్యమంత్రి కోరాలని అన్నారు. రాష్ట్ర శాసనసభ కమిటీ, లోక్ సభ కమిటీ లచే ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని అన్నారు

మహారాణి గాయత్రీ దేవిపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావిస్తూ శ్రీమతి గాయత్రీ దేవిభర్త స్పెయిన్ లో భారత రాయబారిగా వున్నారని, ఈ ఆరోపణలు నిజమే అయితే ఆయనను ఆ పదవిలో ఎందుకు ఉంచాలి ? అని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని, ఈ విషయాన్ని చర్చించరాదని అన్నారు.

అంతకుముందు ఈ సమస్యపై చర్చకు అనుమతిచ్చే విషయమై పెక్కు పాయింట్ ఆఫ్ ఆర్డర్లను సభ్యులు తీసుకొని వచ్చారు

నక్సల్ బరీ పరిస్థితి పై కలకత్తాలో చర్చలు

కలకత్తా జూన్ 19

జూన్ 12 నుండి 5 రోజులపాటు నక్సల్ బరీ ప్రాంతంలో పర్యటించి వచ్చిన రాష్ట్ర మంత్రివర్గ కమిటీ అందజేసిన సమాచారం ప్రాతిపదికపై నేడు పశ్చిమబెంగాల్ మంత్రి వర్గం అసంపూర్తిగా నాల్గు గంటలపాటు చర్చలు జరిపింది. చర్చలు రేపుకూడా కొనసాగుతాయి.

గత మూడు రోజుల్లో ఆ ప్రాంతంలో చిన్నచాటి ఘటనలు మూడు మాత్రమే జరిగినట్లు అధికార ప్రతినిధి తెల్పారు.

అతివాద పెడివాద యుతా రాష్ట్ర మంత్రి వర్గం చేసిన నిర్ణయం పాటించగలదనే అభిప్రాయాన్ని రాష్ట్ర రివెన్యూ మంత్రి మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ హరేకృష్ణ కోనార్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

నక్సల్ బరీ ప్రాంతంలో రాష్ట్రమంత్రులు తిరిగి పర్యటించనున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా, అవసరమైతే పర్యటిస్తామని, అయితే ఆ అవసరం ఉండదని భావిస్తున్నామని శ్రీ కోనార్ చెప్పారు.

ఐక్యసంఘటన పక్షం చర్చలు

నక్సల్ బరీ పరిస్థితిపై పాలకపక్షమైన ఐక్యసంఘటన సభ్యులు నేటి రాత్రి అయిదు గంటలపాటు చర్చలు జరిపారు. సమావేశానికి శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షత వహించారు.

నక్సల్ బరీ ప్రాంతంలోని నెహాలుజాహా గ్రామంలోని ఒక ఇంటి 300 మంది సాయుధులు విల్లు దోచుకున్నట్లు నిలిగురికి ఒక వార్త అందింది.

సిలిగురికి 10 మైళ్ళదూరంలో తేయాకు తోటలో పనిచేసే ఇద్దరు కార్మికులను ఎవరో పట్టుకున్నట్లు ఒకవార్త తెల్పుతున్నది.

బొరిక్ పూర్ సమీపంలోని బనవనాథ్ మిల్లులో ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన వర్కర్లు కమిటీ కార్యదర్శి హత్య గావించబడినట్లు, ఈ సందర్భంగా 7 గురు అరెస్టు చేయబడినట్లు మరో వార్త వచ్చింది.

స్వతంత్రపార్టీ సభ్యుల విమర్శలకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ, జూన్ 19

డార్జిలింగ్ జిల్లా గనుల్లోని ఆవాంతర పరిస్థితులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నదనే స్వతంత్రపార్టీ సభ్యుల ఆరోపణను నేడు లోక్ సభలో కేంద్ర కార్మిక సహాయ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా త్రోసిపుచ్చారు.

ఈ సందర్భంగా, ఇటీవల మార్క్సిస్టు పార్టీకి చెందిన కార్మిక సంఘం, ఎస్. ఎస్. పి.కి చెందిన కార్మిక సంఘ సభ్యులకొట్లాటలు,ఆ కొట్లాటల్లో ఎస్.ఎస్.పి. నాయకుడు, శ్రీ బి. సి. మిశ్రా హత్య గావించబడిన ఘటనలపై సభ్యులు అనేక ప్రశ్నలు వేశారు.

ఎస్. ఎస్. పి. నాయకుని హత్యకు సంబంధించి శ్రీ పటాడియా ప్రశ్నలవేసే సందర్భంగా మార్క్సిస్టు సభ్యుడు ఆ ప్రశ్నను చర్చించటానికి వీలులేదని అభ్యంతరం తీసుకు వచ్చారు.

శ్రీ మధులిమాయే, శ్రీ దండేకర్, ఎ. పి. ఐ. శాస్త్రి శ్రీ నాథ్ పాయ్ ప్రభృతులు ఇలాంటి విషయాలను ఇదివరలో సభలో చర్చించారని అన్నారు.

ఏ గ్రూపునకు చెందినవారైనా సరే ఒక కార్మిక నాయకుని హత్యకు సంబంధించి సభలో చర్చ జరగటానికి తాను వ్యతిరేకిని కానని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు.

సభలో ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ రాష్ట్ర పోలీసు శాఖ ఈ ఘటనపై దర్యాప్తు సాగిస్తున్నదని అన్నారు.

సేలం ఉక్కు ఫ్యాక్టరీకి జపాన్ సాయం

కేంద్రం సహాయం చెయ్యకపోయినా ఫరవాలేదని అన్నాదొరై హామీ

మద్రాసు, జూన్ 20

మద్రాసు శాసనసభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీఅన్నాదొరై కేంద్రం ఇంకా సేలం ఉక్కు ఫ్యాక్టరీ చేపట్టడం లేదని తెలియవచ్చిందని అన్నారు.

ఒకవేళ కేంద్రం ఈ విషయంలో

చైనా ప్రభుత్వ ఆటవిక ప్రవర్తన

శ్రీ అచ్యుతమీనన్ ఖండన

తిరువనంతపురం, జూన్ 20

పెకింగులోని భారత దౌత్య ప్రతినిధులపట్ల చైనా ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ఆటవికంగా వుండటంపట్ల భారత ప్రజలు ఉద్రిక్తత వ్యక్తంచేశారని భారత కమ్యూనిస్టు పార్టీ కేరళ రాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుత మీనన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశ గౌరవాన్ని కాపాడుకొనడానికి భారత ప్రభుత్వం తప్పనిసరిగా తీవ్రచర్యలు తీసుకోవలసి వచ్చిందని శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు

రెడ్ గార్డులు ముట్టడి విరమించిన అనంతర పరిస్థితి

చైనాలోని భారత తాత్కాలిక రాయబారి వివరణ

పెకింగ్, జూన్ 21

పెకింగ్ లోని భారత రాయబార కార్యాలయ సిబ్బందిని, వారి కుటుంబాలను నాలుగు రోజులపాటు రాయబార కార్యాలయంలో రెడ్ గార్డులుముట్టడిచేసినిర్బంధనం చేసిన అనంతరం నేడు వారిని వారి గృహాలకు వెళ్ళనిచ్చారు.

గత రాత్రి చైనా విదేశాంగమంత్రి ఈ ముట్టడిని తొలగించారు.

ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం పెలీ కమ్యూనికేషన్ సౌకర్యాలు పునరుద్ధరింపబడ్డాయనీ, పెకింగ్ లోని భారతీయులపై ఆంక్షలు ఇంకా అవసరంలేదని తనకు మంత్రివర్గ అధికారి చెప్పినట్లు చైనాలోని భారతీయ తాత్కాలిక రాయబారి శ్రీ రామ్ సాతే నేడు చెప్పారు.

గత శుక్రవారం నుండి మొదటి సారిగా కొంతమంది సందర్శకులు, విదేశీ దౌత్యాధికారులు గత రాత్రి భారత రాయబార కార్యాలయంలోకి రాగలిగారని ఆయన చెప్పారు.

రాయబార కార్యాలయ ఉద్యోగుల భార్యా బిడ్డల నందరిని ఢిల్లీ పంపాలని నిశ్చయాన్ని గైకొన్నట్లు శ్రీ సాతే చెప్పారు.

గాయపడిన చైనా దౌత్య కార్యాలయ సిబ్బందిని స్వదేశానికి తెప్పించుకొనేందుకు ఢిల్లీకి ప్రత్యేక విమానాన్ని పంపి సౌకర్యం చూడాలని చైనా ప్రభుత్వాన్ని కోరామనీ, జూన్ 23 న భారతీయ విమానం పెకింగ్ రావడానికి అనుమతివ్వబడుతుందని ఆయనచెప్పారు.

కుటుంబాలను ఢిల్లీకి మార్చేందుకు ఈ విమానం ఉద్దేశింపబడింది.

ఢిల్లీలోని చైనా దౌత్య కార్యాలయానికి వార్తా సాధనాలను తగ్గించడానికి భారత ప్రభుత్వానిదే బాధ్యత అన్న చైనా ఆరోపణల నిజాన్ని శ్రీ సాతేతిరస్కరించారు.

గతరాత్రికూడ కొన్ని ప్రదర్శనలు జరిగాయనీ, నినాదాలిస్తూ గ్రూపులుగా ప్రదర్శనలు జరిగాయనీ, ఎటువంటి యిబ్బంది లేకుండా కొంతమంది దౌత్యోద్యోగులు గతరాత్రి కార్యాలయంనుండి బయటికి వెళ్లగలిగారని చెప్పారు.

ఢిల్లీలో పోలీసుకాపలా ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూన్ 21

చైనా దౌత్యకార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పోలీసు కావలా నేటి ఉదయం 7 గంటలకు ఉపసంహరించబడింది, చైనా దౌత్యోద్యోగులపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను తొలగించిన ఫలితంగా పోలీసు కావలా తొలగించబడింది.

చైనా దౌత్యోద్యోగి స్వదేశానికి పయనం

అవాంఛనీయ వ్యక్తిగా భారత ప్రభుత్వం ప్రకటించిన చైనా దౌత్య కార్యాలయ మాజీ మూడవ కార్యదర్శి హసి - చెన్.హో నేటి ఉదయం ఇక్కడి నుంచి రంగూన్ మీదుగా స్వదేశానికి బయలుదేరారు.

72 గంటలలో భారత దేశం విడిచి వెళ్ళాలని జూన్ 14 వ తేదీన ప్రభుత్వం కోరింది, తరువాత నేటివరకు పొడిగించింది, చైనా దౌత్య కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన ఘటనలో చెన్.హో గాయపడ్డారు.

స్థానిక చైనా యంత్రాంగానికి చెందిన కొద్దిమంది ఆయనకు వీడ్కోలు చెప్పారు.

వైఫల్యం పొందితే అందువల్ల ఏర్పడిన ప్రాంతీయ ఆర్థిక అసమానత్వాన్ని ప్రజలకు తెలుపుతుంది అన్నా రాయన.

రాష్ట్రంలోని ప్రజలు దానిని రాష్ట్ర ప్రణాళిక క్రింద చేపట్టాలని కోరితే ప్రభుత్వం ఈ పెద్ద ప్రణాళిక చేపట్టటానికి సందేహించదు !

జపాన్ సంస్థలు 30 కోట్ల రూపాయలు విదేశీ మారకాన్ని ఇవ్వటానికి అంగీకరించాయి.

కేంద్రంలో పదేళ్ళనుండి ఈ ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలన్న మన కోర్కె అశ్రద్ధ చెయ్యబడుతోంది.

ఈ విషయంపై ఇప్పటివరకూ ఎ శ్రద్ధ వహ్య తీసుకోబడలేదు అని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన డాక్టరు హెచ్.వి. హండే దుక్కాణపురం తయారుచేసే ఒక ఫ్యాక్టరీని సేలంలో పెట్టుకోవచ్చని చేసిన సలహాను ముఖ్యమంత్రి చాలా ఆసక్తిదాయకంగా ఉందని అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్మాణంతలపెట్టి రాష్ట్రప్రభుత్వానికి పారిశ్రామిక లైసెన్సు ఇవ్వటానికి ఒప్పుకోకపోతే ఎలాగ అనేవారి సవాలుయందు ఒక చక్కని పరిష్కారంగా ఫ్యాక్టరీ నిర్మించుకోవచ్చు"

వ్యాఖ్యలు-విమర్శలు

జ్యుట్ పరిశ్రమపై గోష్ఠిలో ఉపన్యసించుతూ కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్ బట్టల మిల్లుల యజమానులకు "అనవసరమైన నిర్బంధాలు విధించడం ప్రభుత్వ అభిమతం కాదని" మనవి చేసుకున్నారు. ఇప్పుడున్న నిర్బంధాలు తొలగించితే ప్రతి ధరలు పెరుగుతాయనీ, పెన్నెంటనే బట్టల ధరలు పెంచాలని ఆందోళన ప్రారంభిస్తుందనీ, అందువల్లనే కంట్రోళ్లను కొనసాగించవలసి వస్తున్నదనీ బాధను వ్యక్తం చేశారు.

"పరిశ్రమదారులు ధరలు పెంచబోమని హామీ యిస్తే వస్త్రాలపై ధరల కంట్రోళ్లను తొలగించడానికి సంతోషంగా అంగీకరించ గలమని" కూడ మంత్రివర్యులు వాగ్దానం చేశారు.

బట్టల మిల్లు యజమానులుగాపున్న గుత్త వ్యాపారుల హామీలపై వాణిజ్య మంత్రికి ఏ విధంగా విశ్వాసం కుదిరిందో తెలియదు. జన సామాన్యానికి మాత్రం జౌళి మిల్లు యజమానుల నిజాయితీపై గాని హామీలపై గాని ఎలాంటి నమ్మకంలేదు.

ఏమంటే గత ఆగస్టులో రూపాయి విదేశీ మారకపు విలువను తగ్గించినప్పుడు ప్రధాని ఇందిరాగాంధి మన దేశంలో తయారయ్యే నాణకం వస్తువుల ధరలేవీ పెరుగవని హామీ యిచ్చింది. ఆమె హామీలతో నిమిత్తం లేకుండానే నిత్యజీవితావసర సరుకుల ధరలన్నీ పెరుగుతూవచ్చాయి. ఇది గత పది నెలలుగా ప్రజలందరి నిత్య జీవితానుభవం కాబట్టి వేరుగా సాక్ష్యాధారాలు అక్కరలేదు.

రూపాయి మారకం విలువ తగ్గింపు అనంతరం గత నవంబరులోనే కేంద్ర ప్రభుత్వం జౌళిసరుకుల ధరలను 10 నుండి 15 శాతం పెంచింది. మరల ఈసంవత్సరం మిస్టర్ దినేష్ సింగ్ వాణిజ్యమంత్రిగావచ్చాక, మిల్లు యజమానుల ఒత్తిడికి తలవొగ్గి, బట్టల ధరలను 6 శాతం పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది.

బట్టల ధరల విషయంలోనే ప్రధాని ఇందిరాగాంధి ప్రజలకిచ్చిన హామీలు రెండు వార్లు నీళ్ళమూటలయ్యాయి. ఆ హామీలను భగ్నంచేయడంలో భాగస్వాములైన దినేష్ సింగ్ ఈ మిపుడుజౌళి పరిశ్రమదార్లు ధరలు పెంచమని.

మిల్లుయజమానులు హామీయిస్తే సంతృప్తిపడి కంట్రోళ్లను తొలగించుతాననడం "కంచెలే చేనుమేసిన చందంగా" హాస్యాస్పదంగా వుంది. జౌళిమిల్లు యజమానులపై మంత్రి వర్యులకు విశ్వాసం వుండటానికి ఏదైనా కారణముండవచ్చు. ధరలు పెరగవనే నమ్మకం మాత్రం ప్రజలకు ఏకోశానా వుండదు.

నిత్యావసరాలైన నిమిత్తం మంత్రులు గుత్తవ్యాపారుల హామీలకు తలవొగ్గడం

గుత్తవ్యాపారుల హామీలు : ప్రజల ప్రాణాలతో చెలగాటం!

వల్ల జీవితావసర వస్తువుల ధరలు మరింత పెరుగుతాయి. జనసామాన్యం ప్రాణాలతో చెలగాటమాడేందుకు స్వార్థపరులైన గుత్త వ్యాపారులకు మరింత స్వేచ్ఛదొరుకుతుంది.

* * *

బ్యాంకులపై సోషల్ కంట్రోల్ వుండాలనే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం ఆచరణలో కేవలం ప్రజలను మభ్యపరచేందుకేనని నిరూపితమయింది. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి జరిపించిన భారత ప్రయివేటు బ్యాంకు అధ్యక్షుల సమావేశంలో ఈ విషయం రూఢి అయింది

ఐతే బ్యాంకులు వ్యవసాయాభివృద్ధికి సరపతి సౌకర్యాలు కలిగించడంలో విఫలమయ్యాయనే హితోపదేశం చేసినందుకు గుత్తవ్యాపారుల గొంతుకైన పత్రిక "ఇండియన్ ఎక్స్ ప్రెస్"కు కోపకారణమయింది.

"బ్యాంకుల్లోని నిల్వ సొమ్ము బాధ్యతా రాహిత్యం ఉపయోగింపబడింది. దీనా జెట్లది. నామమాత్రంగా అవసరమైన పలానా లక్ష్యాన్ని నెరవేర్చేందుకు బ్యాంకులు పెట్టుబడి పెట్టాలని వాదించడం సరికాదు." అని విమర్శించింది వ్యవసాయదారులకు పెట్టుబడి పెట్టడమంటే స్పెక్యులేషన్ కు తలవొంచడమనీ, "బ్యాంకింగ్ విధానానికే నష్టదాయకమనీ"సంపాదకీయంలో గోలపెట్టింది

బ్యాంకుల్లో డిపాజిట్లు దాచుకున్నవారి ప్రయోజనాలను కాపాడుతున్నట్లుగా గుత్త వ్యాపారుల వాణిపేస్తున్న వాదన సరైనది కాదు. బ్యాంకులు ప్రస్తుతం స్పెక్యులేషన్ వ్యాపారానికే ఇతోధికంగా వారు అందరికీ వినియోగపడుతున్నాయి. ఉదాహరణకు మార్కెట్లో కైతాంగం నుండి ధాన్యాలను కొనడానికి నిల్వ వ్యాపార స్థలాలు కొన్ని ఏర్పాటైనప్పుడు అప్పులిస్తున్నాయి. తర్వాత ధరలు హెచ్చగానే అమ్మి విపరీతంగా లాభాలు పొందటానికి వ్యాపారస్తులకు విపరీత లాభాలు సంపాదిస్తున్నారు. ఇలాంటి స్పెక్యులేషన్ కు బ్యాంకులు

వారాకీతా వినియోగపడుతున్నాయి. గుత్త వ్యాపారుల లాభంగడించుకునే వున్నారు.

ఎటుతిరిగీ వ్యవసాయదారులైన రైతాంగానికి మాత్రం వ్యవసాయ అవసరాలనిమిత్తం పరపతి సౌకర్యాలను కలుగజేయడానికి బ్యాంకులు నిరాకరించుతున్నాయి. అలా చేస్తే పంటలు దెబ్బతిన్నప్పుడు నష్టం రావచ్చు. కాబట్టి స్పెక్యులేషన్ ప్రమాదం వుందని "ఎక్స్ ప్రెస్" పత్రికావాదనకావచ్చు.

వేయిమంది రైతులను మోసంచేసి, పాలగా ధాన్యంకొనే వ్యాపారికి బ్యాంకులు అప్పులివ్వడం సరియైన పద్ధతిగానూ, దీపా దిద్ర ప్రయోజనాలకు అనుగుణంగానూ ఎక్స్ ప్రెస్ సంపాదకునికి కన్పించుతోంది కాని రైతాంగానికి వ్యవసాయ అప్పులకు అప్పిస్తే, పంట దెబ్బతినే ప్రమాదమున్నది కాబట్టి బ్యాంకింగ్ విధానానికే నష్టమని వాపోతున్నారు.

వాస్తవం ఏమిటి? యాభైకోట్ల జనాభా గల భారతదేశంలో నూటికి 70 మంది యున్న రైతాంగం అంగంటి ప్రమాదకరస్థితి లోనే కొట్టు మిట్టాడుతోంది. పరపతి సౌకర్యం లేనందునే రైతాంగం వ్యవసాయోత్పత్తిని తగినంతగా పెంచలేకపోయింది. ఆహారం స్వయం సమృద్ధిని సాధించలేకపోవడానికి ఇదొక కీలకమైన కారణం.

వ్యాపారస్థులకు స్పెక్యులేటర్లకు అప్పిస్తే కొన్నివేలమంది నోటికాడైనా కూడు తీసుకుపోతారు కాబట్టి మా బ్యాంకింగ్ విధానం క్షేమంగా వుంటుందని వాదించడం గుత్తవ్యాపారుల సహజస్వభావం ! కాని ప్రజా శ్రేయస్సు గోరేవారు జాతీయ స్వయం సమృద్ధిని సాధించాలని కోరే దేశభక్తులు మాత్రం స్వార్థపరుల వితండవాదనను కాదనుచేయడం బ్యాంకులను జాతీయంచేసి వ్యవసాయ అప్పులకు ప్రాముఖ్యమిచ్చినప్పుడే స్వయం సమృద్ధిని సాధించడం జాతి భవిష్యత్తు ఆధారపడి వుందన్న వాస్తవాన్ని గుర్తించి తీరుతారు.

జూలై 1 నుంచి అదనపు పని గంటల బహిష్కరణ

పి. అండ్ టి. ఉద్యోగుల జాతీయ సమాఖ్య పిలుపు

హైదరాబాద్, జూన్ 19

అత్యవసర పరిస్థితి పేరిట యింకా కొనసాగిస్తున్న అదనపు పని గంటల విధానాన్ని తొలగించేందుకు వీలుగా వచ్చే నెల 1 నుండి యింతవరకు పనిచేస్తున్న అదనపు పనిని నిరాకరించవలసిందిగా ఉద్యోగులకు పిలుపునిచ్చినట్లు హైదరాబాద్ నగర తంతి తపాల ఉద్యోగుల సమన్వయకమిటీ కన్వీనర్ శ్రీ సి. గోపాలస్వామి నేడొక ప్రకటన ద్వారా తెలియజేశారు.

1962 చైనా దురాక్రమణ, 1965 లో పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులలో 4 లక్షల మంది సభ్యులు గల తంతి తపాలా ఉద్యోగుల జాతీయసమాఖ్య భారత ప్రభుత్వం ప్రక్క నిలిచినదనీ, అలాగే అదనపు పని గంటలచేపు అవసరంగా పనిచేయడానికి అంగీకరించినదనీ అలాంటి వాస్తవమైన అత్యవసర పరిస్థితులు కారణంగా పనిభారాన్ని తొలగించి యథాప్రకారంపనిచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరిందనీ ప్రభుత్వంనుండి తగుజవాబు రానికారణంగా జూలై 1 నుండి అదనపు పనిని బహిష్కరించవలసిందిగా జాతీయ సమాఖ్య ఉద్యోగులకు పిలుపు యిచ్చినట్లు తెలియజేశారు

హైదరాబాద్ ప్రాంతీయ కార్యకర్తల సమావేశం నిర్వహణకమిటీ సమావేశం జూన్ 21 న ఫాతే మైదాన్ క్లబ్ లో సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని అక్కడి కార్యక్రమం అమలుపరచడానికి ఆ గుత్త చర్చలు జరుపుతారని తెలిపారు.

ప్రజల సమస్యల పట్ల మహారాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

అవిశ్వాస తీర్మానంపై ప్రసంగిస్తూ పలువురు ప్రతిపక్ష సభ్యుల విమర్శ

బొంబాయి, జూన్ 20

రాష్ట్రంలోని సామాన్య మానవుని సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పొందిందని మహారాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ప్రసంగిస్తూ పలువురు నిశితంగా విమర్శించారు

అవిశ్వాస తీర్మానంపై రెండు రోజులపాటు జరిగిన చర్చలో పాల్గొన్న అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ధరలపెరుగుదలను అదుపు చేయుటలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు.

9 మంది ప్రతిపక్ష సభ్యులు, బిల్డింగ్స్, వార్తా వసతిశాఖ మంత్రి శ్రీ యం. ఎ. వైరశెట్ తో సహా ఐదుగురు కాంగ్రెస్ సభ్యులు అవిశ్వాసతీర్మానంపై ప్రసంగించారు.

ధరల పెరుగుదలతో సహా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం విఫలం చెందుట వలన ప్రజలలో ఏర్పడిన అసంతృప్తిని వ్యక్తం చేయుటమే ఈ అవిశ్వాస తీర్మానం ఉద్దేశమని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. హెచ్. మిటూపే చెప్పారు.

పవిత్రమైన పశువులను చేపట్టినాటినుండి వరుసగా అనేక ఆటలు జరిపినందుకు మరియు పట్టి నినాదాలతో ప్రజలను మభ్యపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు.

హైబ్రిడ్ రకాల వాడకం, జొన్న, తెలంగ్ నెదిల్ వరిని సాగుచేయుటలో ముఖ్యమంత్రి పదకొతన్ని విఫలం చెందారని శ్రీ దులూప్ విమర్శించారు. అందుకు నిదర్శనంగా ఆయన ప్రభుత్వ అధికారాలను, సాధించిన దానిని గురించి ఆయన లెక్కలను వివరించారు.

పడే పడే బాయి లివర్ దారని కెక్ మూతగా ధరలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ధరలు నిత్యం పెరుగుతూనే వున్నాయి. పాలు, వంటవార ధరలను పెంచి తరల పెరుగుదలకు ప్రభుత్వం దోహదం చేసిందని ఆయన విమర్శించారు.

పరిశ్రమలను మూసివేయుటం, కొ తొలగింపు లాకౌట్ నిత్య కృత్యమయ్యాయి అందుకు ఫలితంగా ఉద్యోగ అవకాశాలు విస్తృతమయ్యేందుకు బదులుగా తగ్గిపోతున్నాయి. దీని ఫలితంగా మొత్తంమీద గ్రామీణప్రాంతాల్లోనిచిన్నతరహావ్యవసాయదారులు,వ్యవసాయ కార్మికులు,ఆదివాసులు, నగరాలలోని, పట్టణాలలోని పారిశ్రామిక కార్మికులు, స్వల్ప ఆదాయ వర్గాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతిపక్ష నాయకుడు పేర్కొన్నారు

మీ పార్టీ పేరును ఉపయోగించుకొని కొంతకాలం ప్రజలను మోసం చేయవచ్చు. బడాపెట్టుబడిదారులనుండి ధనపు సంచులు సంపాదించి ఎరికొంత కాలం మోసంచెయ్యవచ్చు కాని ఎల్లకాలం ప్రజలను మీరు మోసగించలేరు అని ప్రతిపక్ష నాయకుడు హెచ్చరించారు.

ప్రభుత్వం ధరలను అదుపు చేసేందుకు తీవ్రంగా కృషి చేసిందని కాంగ్రెస్ సభ్యులు ప్రసంగించారు.

ధరల విషయంలో తిరిగి ఎన్నికలు జరపాలని శ్రీ డి. బి పాటిల్ (పి.డబ్ల్యు.పి) సవాలు చేశారు.

శ్రీ సి. డి. పాటిల్ (కాం) ప్రసంగాన్ని ప్రారంభించేసరికి సభ వ్యవధి ముగిసింది, చర్చ తిరిగి గురువారం జరుగుతుంది.

సవరణ

విశాలాంధ్ర జూన్ 21 వ తేదీ సంచిక సంపాదకీయంలో ప్రపంచంలోని యూదుల సంఖ్య 20 లక్షలనీ, ఇజ్రాయిల్ లో యూదుల సంఖ్య 2 లక్షలనీ ప్రచురించబడ్డది. అది పొరపాటు వరుసగా వాస్తవంగా యూదుల సంఖ్య 1 కోటి 20 లక్షలు. ఇజ్రాయిల్ లో యూదుల జనాభా 20 లక్షలు పొరపాటుకు చింతిస్తున్నాము

వి సం

పెకింగ్‌లో భారతదౌత్య కార్యాలయంపై దిగ్బంధనం తొలగింపు: తదనుగుణంగా ఢిల్లీలో చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 20

పెకింగ్‌లో గత 4 రోజులుగా భారత దౌత్య సిబ్బందిపై పెకింగ్ పాలకులు అమలు జరుపుతున్న దిగ్బంధనం, రెడ్‌గార్డుల ముట్టడి నేడు విరమించినట్లు ఇక్కడికి వర్తమానం అందింది.

చైనా చర్యకు ప్రతి చర్యగా ఢిల్లీలోని దౌత్య సిబ్బందిపై విధించిన ఆంక్షలను రేపటి ఉదయం నుండి ఉపసంహరించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది

పెకింగ్, ఢిల్లీలలోని భారత, చైనా దౌత్య సిబ్బందిలో కొందరిని వారివారి స్వదేశాలకు తీసుకువెళ్ళడానికి ఈనెల 23 వ తేదీన ఉభయదేశాలు పరస్పరం విమానాలు పంపుకొనడానికి భారతదేశం చైనాకు ప్రతిపాదన చేసింది.

ఐదు రోజులుగా దౌత్య కార్యాలయం ప్రాంగణంలో చిక్కుపడిపోయిన భారత సిబ్బంది, వారి కుటుంబాలు నేడు వారి వారి స్వగృహాలకు వెళ్ళడానికి అనుమతిలభించింది.

